65. 04-08-2017:- ఆగస్ట్ 1వ తేదీ ప్రజా శాస్త్రవేత్త భార్గవ మృతి. మా.వి.వే. తరఫున సాంబశివ రావు, హనుమంత రావు, నివాళి. అంత్యక్రియలకు హాజరు.

66. 06 -08-2017:-హైదరాబాద్ స్టడీ సర్కిల్ లో హేతువాది ఎస్. జయరామరెడ్డి , భార్గవ మరణాలకు సంతాపం తెలుపుతూ సభ. భా.నా.స నూకరాజు, మురళీధర్,హనుమంతరావు, విజయగోపాల్,ఈశ్వరలింగం, హాజరు.

67. 13 -08-2017:- పెద్దపల్లి జిల్లా మా.వి.వే. కార్యకర్తల సమావేశం. నూతన బాధ్యుల ఎంపిక. హనుమంత రావు, వెంకన్న, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

68. 13 -08-2017:- ఖమ్మం జిల్లా లో మా.వి.వే. పరిచయ సభ. ఆర్. వీరబాబు, తుమ్మ భాస్కర్, ఈశ్వర్ లింగం , సాంబశివ రావు, కే.అంజయ్య, మొదలగు వారు పాల్గొన్నారు.

69. 20 -08-2017:-హైదరాబాద్ లో నరేంద్ర దభోల్కర్ 4 వ వర్ధంతి సభ. సుందరయ్య కలానిలయం లో రౌండ్ టేబుల్ సమావేశం.హనుమంత రావు, విక్రం, స్వరాజ్యలక్ష్మి, రాధారాణి, సి.ఎల్.ఎన్.గాంధీ,తుమ్మ ప్రసాద్,మురళీ ధర, బి.వి.రాదాకృష్ణ మూర్తి, అనిశెట్టి శాయి కుమార్, సాంబశివ రావు మొదలగు వారు పాల్గొన్నారు.

70. 03 -09-2017:- సూర్యాపేట జిల్లా , రాష్ట్ర కార్య వర్గాల సంయుక్త సమావేశం కోదాడలో జరిగింది. మహా సభల నిర్వహణ పై పథక రచన జరిగింది.

## మిత్రులారా!

ఈ రెండేళ్ళ వ్యవధిలో ఇంకా పలు కార్య క్రమాలు జరిగివుంటాయి. కార్యకర్తలు పంపనందువల్ల నా దృష్టికి అవి వచ్చి ఉండక పోవచ్చు. కార్య క్రమాలలో పాల్గొన్నవారి అందరి పేర్లు నివేదిక విస్తరణ భీతితో ఇవ్వ లేకపోతున్నాను. అందుకు క్షంతవ్యుడను. ఈ రెండేళ్ళ లో కార్య క్రమాలకు ఆర్థికం గా, హార్దికం గా సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. రాబోయే కాలంలో కూడా మానవ వాద పతాకను సమున్నతం గావించటానికి మీ అందరి సహాయ సహకారాలు మానవ వికాస వేదికకు వుండాలని కోరుతూ , మీ ఆమోదానికి ఈ నివేదికను సమర్పిస్తున్నాను.

పి. సత్తయ్య
ప్రధాన కార్యదర్శి ,
మానవ వికాస వేదిక ,
తెలంగాణా.